# అడ్డదారి

**శ్రీ "కండిల"**

జనతా ఎక్స్‌ప్రెస్ పిఠాపురం స్టేషన్ వదిలిపెట్టేసరికి తెల్లవారుజాము నాలుగుగంటలయ్యింది. తెల్లగా వెలుగు రావడానికి ఇంకా ఒకగంట పడుతుంది. రైలుదిగి అందరికంటె ఆలస్యంగా దిగినవారు అవతారంగారే. నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ పిఠాపురం చేరువన కుమారపురంవైపు సాగుతున్నారు. కుమారపురానికి రోడ్డునబడి వెళ్లాలంటే రెండు మైళ్లు నడవాలి. అడ్డత్రోవవుందికూడా; అవతారంగారికి ఆ దారి సుపరిచితమైనదే. రెండుతోపులు దాటి మళ్లగట్టు పట్టుకొంటే అరగంటసేపటికి ఇల్లు చేరుకుంటారు. ఆ తోపులలోను ఒకటి తెల్లజామితోట. రెండవదానిలో సగపాళంలో ఏపుగా పెంచబడ్డ మామిళ్లు, నారింజలు, సపోటాలు ఉంటాయి. మామిళ్లు పూతమీద వున్నాయి. సపోటాలు పరువుకొచ్చాయి—ఏటొచ్చీ నారింజలే పుష్కలంగా ఫలించి ఆ శీత గాలికి చక్కని ఫలాల్ని అక్కడక్కడ రాల్చి భూదేవి ఉపరితలానికి శోభ కూర్చుతున్నాయి

అవతారంగారు తోటలో అడుగుపెట్టేసరికి ఇంకా చీకటి వుంది. ఆ చీకటిలో క్రిందపడిన నారింజపండ్లు స్పష్టంగా కనబడుతున్నాయి. తోటను గిందరగందర చేస్తూ కొన్ని కోతులు అటూ ఇటూ చెట్టుమీదికి గెంతుతూ కిచకిచలాడుతున్నాయి. ఎన్నడూ లేనిది అవతారంగారు అక్కడ కొంచెం దురాశకు అతిగా లొంగిపోయారు. ఒకటి రెండుపండ్లు తీసుకొని చేతిసంచిలో వేసుకొందామనిపించింది. చుట్టూ కలయజూచి ఎవ్వరూ లేరు గదా అని తనకు తానే గుణించుకొని రెండుపళ్లు పైకితీశారు. చిక్కని రంగుతో మిలమిలలాడుతూ ఆ నారింజలు ఆయన్ని ముగ్ధపరుస్తూ లోలోపల ఆశను కొంచెం లోతుగానే రగిల్చాయి. అదోలాగు ననిపించి ఒకపండును ఒలవడం ప్రారంభించారు. గోటిని చొనిపి చొనపగానే మెత్తగా దాని తోలు విడిపోతోంది. ఇంతలోనే కొంత మనుష్యులు వచ్చే అలికిడయ్యింది. అప్పటివరకు ఆ ధ్యాసలో లేని అవతారంగారు తలఎత్తి అటు చూశారు. ఇద్దరు వ్యక్తులు ఆయనవైపే తదేకంగా ఆయన్ను ఒక దొంగను చూస్తున్నట్లు పరకాయిస్తూ రావడం పసిగట్టారు. తత్క్షణం ఆయనకో ఊహా తట్టింది. ఏమీ ఎరగనివానికిమల్లె ఆ రెండు నారింజపండ్లు క్రిందికి జారవిడిచారు.

"అగలాగ! ఎవరు నువ్వు? తెల్లవారిందా దొంగతనానికి?" అంటూ అవతారంగార్ని ఎదుర్కొన్న ఇద్దరిలో ఒకాయన ఉరిమినట్లు గర్జించాడు. ఆయన ప్రక్కనేవున్న వేరొకడు — బహుశా ఆయన తాబేదారు కావచ్చు— తీవ్రంగా ఆయనకు మద్దతు ఇచ్చాడు. అవతారంగారు అదోకవిధమైన తత్త్వాలోచితయుక్తి ప్రయోగించారు. కాని ఆ పాచిక పారుతుందా పారదా అని నిశితంగా ఆయన ఊహాపటిమ ముందుకు వెళ్లలేకపోయింది.

"అదేమిటండీ అలాగంటున్నారు? నేనేమీ దొంగతనం చేయలేదు — మా వూరికి ఈ తోపుమీదుగానైతే రెండుపుంజీల అడుగులు కలిసివస్తాయని ఈ దారిన వస్తున్నాను" అంటున్న అవతారంగారిని ఎర్రగా చూశాడు యజమాని. ఇంతలోనే ఆయన ఉద్యోగాడు — క్షణంక్రితమే — విరగబూచిన అంటుమామిడిగున్న క్రింద అవతారంగారిచే చల్లగా జారవిడవబడ్డ రెండు నారింజల్ని ముందుకు పట్టుకొచ్చి "అబద్ధాలెందుకు బాబూ? తమరిప్పుడేకాదూ వీటిన్ని చల్లగా ఒగేసినారు? చూడండి—ఒదానికి తొక్కకూడా దీసినారు—కొంత భోంచేద్దామని గాబోలు" అన్నాడు పళ్ళు ఇకిలిస్తూ.

"ఏమో, అది నాకు తెలియదు. నేనేమీ యెరగను" వ్యర్థంగానే దిరాయించారు అవతారంగారు.

"పురాగా దొరికికూడా బుకాయిస్తావేమయ్యా. పెద్దమనిషివి. ఎక్కడేనా జీడిపిందెతోడిగిన మామిళ్ళు నారింజల్ని రాల్తాయా? అందులోనూ పళ్లను ఒలిచిపడేస్తాయేమిటి?" తనపక్షం పినిపెట్టాడు అసామీ.

మాయ అవతారంగారు మళ్ళీ క్రిందపడికూడా పైపందెం నాదే అనే వస్తాదువలె ఇంకా మొరాయించి "అయితే తోటమీదిగదా అని మీమాట చెలాయన్నమాట. అవరసన కోతులు అంతా హంగామా చేస్తున్నాయి. తెల్లవారుజామున రెండుపళ్ళు కోసుకొచ్చి పడవెయ్యడం ఇక్కడ వాటికి ఏమైనా ఘనకార్యమా?" అన్నారు.

"ఔనౌను. మనుష్యులుకూడా కోతులే. కోతులు క్రమక్రమంగా మనుష్యులయ్యాయంటూ మనుష్యులు క్రమక్రమంగా కోతులౌతున్నారు. ఎందుకండీ అంత వితర్కం? మీ కుడిచేయి ఇటు చూపండి. మీ గుట్టు నదే బట్టబయలు చేస్తుంది." అంటూ అసామీ, అవతారంగారిచేతిని చివాలున లాక్కొని తన ముక్కు దగ్గర పెట్టుకొన్నాడు. గుమ్మని నారింజకాయ వాసన ఆయన ముక్కుపుటాలకి సోకింది. అవతారంగారి బొటనవ్రేలిమీద చమురు చారికలు ఇంకా ఆరనేలేదు. ఆయన మొగం వెలవేశారు. కత్తివేటుకు నెత్తురుచుక్క లేదు నుదుటిపై. నోటిమాట పెకలడం లేదు. మౌనంగా తల వాల్చేశారు.

"లేచినవేళ మంచిదిగాదు బాబూ. పాసిక పారలేదు. పెద్ద పెద్ద మారాజులే సిన్నకి సితక్క కక్కుర్తి పడతవుంటే యీనాటోళ్ళ కొచ్చిందా? ఇయన్నీ యెరక్క మా యాజమాని మన్యుల్ని దుమ్ముగులుపుతూంటాడు." హేళనగా పళ్ళు సకిలిస్తూ వెక్కిరించాడు అవతారంగారి అవస్థను తాబేదారు.

"చాలు పదండి ఈపాటికి. జాగ్రత్తగా మసులుకుని ఇల్లు చేరుకోండి." అని ఆ యజమాని, ఉదారుడు తోటలో తన మకాం

పైపు మళ్ళిపోయారు. అవతారం గారికి తన ఎదుట నంతా శూన్యముగా వున్నట్లు, కళ్ళు చీకట్లు గమ్మినట్లు ఏమీతోచక బరువుగా అడుగులు ముందుకుపడ్డాయి.

## 2

తెల్లగా తెల్లవారింది. సూర్యోదయానికి ఇంకా ఒక అర్ధ గంటకు పైగా వ్యవధి వుంటుంది. అవతారంగారు ఇంకా ఆ నారింజ తోటను పూర్తిగా అధిగమించి బయటపడలేదు. ఆతొపు ఆయన్ను బయటకు పోవలసినదిగా ఎంత వేగిరపెడుతున్నా ఆకర్షణ నుంచి తప్పించుకోలేక పోతున్నాడు. పదిబారల దూరంలో తోటకు కంచె కన్పడుతోంది. అది దాటితే మళ్ళీ చెట్లు తగులుతుంది. ఇంక అక్కడకు అంది పుచ్చుకున్నట్లు వుంటుంది సుహారపురం. అయితే ఈ కాసేపటిలోను అవతారంగారికి గొడవ మళ్ళీ ఎక్కువైనట్లుంది. చెట్లక్రింద రాలిపడిన నారింజపండ్లు చితచితలాడుతూ కొట్టవస్తున్నాయి నిజంగా ఒక్క పండునయినా అంగుకోకుండా వుండటం మనిషిశరీరం గాదు. కాని అవతారంగారు మళ్ళీ ఆ పళ్ళను ముట్టుకో తలచిన మాట కాదు.

అయితే అవతారంగారు మనిషి. రక్తమాంసాలు గల మనిషి ఆశాపాశం చేత బాధింపబడ్డ మనిషి అసలు కోరిక తీరే అంత. అది తీరేవరకు నిద్రపోదు. మనసు నిద్ర పోనివ్వదు. తత్ఫలితంగా ఎట్టి శిక్షయినా తలపడడానికే మానవ ప్రవృత్తి పూనుకొంటుంది గాని ఇది మోహపాశమని గాని, భ్రాంతి అని గాని వదలిపెట్టదు గదా! కొలనిలో తామరతూడుకై ఎగబడే ఏనుగ మొసలి ఉంటుందని తెలిసీ కూడా దాన్ని లక్ష్యపెట్టదు.

ఇక్కడ ఇంకొక వైపరీత్యం సంభవించింది. కోరికకు ప్రత్యర్థియైన ప్రతికారం కూడా జతపడింది. అది కేవలం అనవసరం; కాగా మూర్ఖత్వం అవతారంగారనుకొంటున్నారు "ఈ నాలుగుబారల్లోను ఇంతలోకే ఎవరు వచ్చి చస్తారు? కాకపోయినా మనిమంత మనిషిని పట్టుకొని, వెనకది, రెండుపండ్లు తీసుకొంటేమాత్రం – దానికింత యాగీనా? ఇప్పుడు ఎవడొస్తాడో చూస్తాగా? సంచినిండా ఎత్తుకొని కంచె దాటుస్తాను. వాళ్లు ఒక వేళ ఆ మూలనుంచి చూచినా ఇక్కడకు వచ్చేసరికి నేను ఊరి తలవాకిట్లో వుంటాను. అప్పుడు ఇవి తమ పళ్ళని ఎలా రుజువుచేస్తారు? పొరుగూరివాడు ఇక్కడకొచ్చి తోటకొన్నాడుగదా అని ఇంత పొగరా?"

మనస్సు ఒక నిశ్చయానికి వచ్చేసరికి పనిని చెయ్యడానికి శరీరం దానంతటది ఉరకలు వేస్తుంది. మరి కాసేపటికి అవతారం గారు వంగి చెట్లక్రింద రాలిన చెంబెడేసి నారింజపండ్లు అరడజను కుపైగా సంచిలో వేసుకొన్నారు. అక్కడితో ఆగాలా? చేతులలోనే వున్న ఇకొక చెట్టుక్రింది పళ్ళు ఆయన్ను మరీ బలంగా లాక్కున్నాయి. అవతారంగారు ఇప్పుడు జాగ్రత్తపడినా లాభం లేదు. కాని ఇది మన భ్రమ. లేకపోతే చోపకందూరం శరవేగంతో కోరికవల్ల ఈద్వాగ్డ్డ మనం అది త్రోసివేసి సుడిగుండంలోంచి బయటపడగలమా? మహామహులు సుడితలో పడిపోయారు. మనమూ అవతారంగారూ ఒక లెక్కా? అంతే. ఆయన రెండవ చెట్టుక్రింది





మీ కుటుంబమునకంతటికి ఆరోగ్యమునకు ఆల్‌విటోన్ ఉపయోగించుము ఉత్సాహము శక్తినిచ్చు ఆల్‌విటోన్ వందు ఆల్‌మండ్, బార్లిమాల్టు, మీగడపాలు, కోకో చేర్చబడి విటమిన్లు, కాల్సియం ఎక్కువగాగలదు వేడిగా లేక చల్లగా త్రాగుటకు వీలైనది, చక్కని రుచి, ఉత్సాహమునిచ్చు పానీయము

ALVITONE




ఆరోగ్యమిచ్చే
ఆహార పానీయము

ఆల్విటోన్ లాబొరేటరీస్,
మద్రాసు-16.

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు. స్వతంత్ర ఏజెన్సీస్,
గాంధీనగర్, విజయవాడ-2.

జారింజవంటు వైపు వంగాలో లేదో అది భూమికి లేచిరాని పండుగా ఆయన చెయ్యి దానికి అతుక్కుపోయినట్లు, జబ్బ లాక్కుని కూడు పవరించుకొని వంగినమనిషి లేచి నిలబడి తమాయించుకోడానికి కూడా ఎంతమాత్రమూ అవకాశంలేని చిక్కులో ఇరుక్కుపోయారు. బలిష్టమైన ఒక మూర్తి హస్తం, ఉక్కు చెయ్యి అవతారం గారి భుజాన్ని పొడిచి పట్టుకొని భూమిమీదకు అణిచి వేస్తున్నట్టుంది. తలెత్తి చూశారు. గంటసేపైనా దాటని క్రితం ఆయన చూచిన తోటయజమానిగారి ఉద్దారుని వశంగా అవతారంగారు బందీకృతులై వున్నారు. ఆ కింకరుని బలపరాక్రమాలు అవతారం గారివాటికంటె ఎన్నో రెట్లు హెచ్చు. ఆయన వాడినుంచి తప్పించుకు పోదామని ఆలోచించడమంత మూర్ఖత్వం మరొకటి వుండదు. ఎంచేతనంటే ఆ ప్రయత్నం వ్యర్థం. ఒక వేళ ప్రయత్నిద్దామనుకొన్నా ఆ ప్రక్రియ ఉచ్చుల్ని మరింత దగ్గరగా బిగించి రామచిలుక అవస్థను విపరీతంగా ప్రమాదభరితం చేస్తుంది.

ఉద్దారుడు పెద్దపెట్టున అంగలేసుకుంటూ అవతారంగారిని లాక్కొని తోటమధ్యనున్న తాటాకుపాక మకాంలో ఎత్తయిన మట్టి దిబ్బమీద సింహాసనారూఢుడైన న్యాయాధిపతిలాగ తనాయించి కూర్చున్న యజమాని ముందు హాజరుపెట్టాడు. అవతారంగారు కొద్దిసేపటి క్రితమే కేవలం గౌరవ పురస్కృతి మైన హెచ్చరికతో తనను వదిలిపుచ్చిన యజమానినిచూచి ఏడుస్తూ తలవంచుకొని నిల్చున్నారు. ఆయన ఇప్పుడు నేరస్తుడు; కాగా ఒక ఘరానాదొంగ; పేరుమోసిన పెద్దమనిషి.

"ఏమండీ మీకు మాటలతో పెట్టిన గడ్డి చాలలేదన్నమాట! లేకపోతే ఇక్కడున్న వాళ్ళింత గుడ్డివెధవలు, ఆపదరగివు కేటు చేతికి దొరికిపోకుండా పోదామనా? మీ ధైర్యానికి నాకు ఆశ్చర్యం కలుగుతోంది. తోటకావలికాస్తున్నవాళ్ళు పొగడగూరి ఆసాములు గదా అని మీ ధీమా కాబోలు! న్యాయమనేది మీకు మాకు ఒకటే. తప్పు అంతే. ఇప్పుడు నిన్నిక్కడ చెట్టుకు రెక్కలు విరిచికట్టి తొక్కలొలిచి ఎవడొస్తాడో కాపాడానికి! ఇప్పుడైనా నేరం చేశానని ఒప్పుకుంటావా? లేక కొరడాలు ఎంచినిండ వుంచుకొని కూడా బుకాయిస్తావా? ఏమో— ఈ పంచి నాదిగాదు. నేను కలగంటున్నాను. అంటావా?" అని ఉరుముతూ ఉద్దారుడను సంజ్ఞచేశాడు ఆ పంచిలో వున్నవన్నీ బలిపెట్టమని. వాడు క్షణంలో పంచి ఖాళీచేశాడు. అక్కడ ప్రోగుపడ్డ వాటిలో ఎనిమిదినారింజ పండ్లు, రెండు చొక్కాలు, రెండుపంచెలు, ఒక 'లాల్ - ఇమ్లీ' కంపెనీవారి పచ్చశాలువా, ఒకవూలు స్వెటరు, రెండుమూడు కొంగ తల పంచలు ఉన్నాయి. అవతారంగారి నేరం నప్పాంబటి పరిపోయింది. లేకపోతే ఆ ఉద్రేకంలో యజమాని ఆజ్ఞకు బద్ధుడై ఉద్దారుడు ఆయన వెన్నువిరిచి వుండేవాడు. "పీడిక తిగిన తా సే చేయ్యాలి అప్పుడుగాని రోగం నయంగా కుదరదు." అని అవతారంగారి శాలువాను, స్వెటరును తీసుకుపోన్నారు. ఆయన సంగతేమి? ఉద్దారుడు, యజమాని వాటిని పంచుకొన్నారు. ముకింగలాగలె నన్న ఉద్దారుని భుజమ్మీదనుంచి 'అగ్నిదేవలోహి' శాలువా 'లాల్ — ఇమ్లీ' కంపెనీవారిది అతపచ్చనిది— తన యజ

మానిని చూచి జాలిపడి విహరిస్తున్నట్టుంది. లేక అది ఆత్మీయంగా నుండి తనకు ప్రాప్తించిన బానిసత్వానికే గర్వించిందేమో!

అవతారంగారు తోపు కంచె దాటేసరికి సూర్యోదయమయ్యింది. పంచెకట్టు యొత్తకుండా ఆ బాలభానుని ముఖారవిందం చూడలేక సిగ్గుపడుతున్నట్టు, అప్పటిదాకా ఏమీ జరుగనట్లే స్థిరచిత్తంతో గ్రామంలో ప్రవేశించి తనయిలుమూడం చూడడానికి నిశ్చయం చేస్తున్నట్లు అవతారంగారు కుమారపురం ప్రవేశించారు.

## 3

ఈ దుర్ఘటన జరిగిన తర్వాత మూడుసంవత్సరాలు కాలవాహినిలో గడిచిపోయాయి. కాలం తనతో బాటు ప్రపంచంలో ఎన్నో మార్పులు తీసుకువచ్చింది. కొందరు గొప్పవారు కొద్దివారయ్యారు. మరికొందరు చిన్నవాళ్ళు లేమినుంచి కలిమికి ఆశ్చర్యం కలిగించేటట్లుగా పెరిగారు. కుమారపురంలో అందరికంటె అవతారంగారి గురించే ఇప్పుడు మహాఘనంగా చెప్పుకుంటున్నారు. "ఏళ్ళ మారినపుడు జ్యోతిలాగు వెలుగుతుంది. 'కలిసివచ్చే కాలానికి నడిచివచ్చే బిడ్డ పుడతాడు'— లేకపోతే దేశంమీద ఎంతమంది వైద్యులు లేరు! వీరింటముందే జనం విరగబడాలా? ఈయనేనా యం. బి. బి. యస్. డాక్టరా! లేకపోతే ఆయుర్వేద భిషగ్వరుడా! ఏదో నాలుగు ఇంగ్లీషు ముక్కలు నేర్చుకొనే వుంటాడు. అంత మాత్రంచేత ఇల్లుకట్టుకున్న వైద్యులను మించిన గిరాకీ యేమిటి?"

"హోమియోపతిలో అద్భుతమైన ఔషధాలున్నాయంటారు. ఆ పంథాలో మందుకు అరిదా లెందుకేగాని! వచ్చివచ్చి ఆ మహాలక్ష్మి కాళ్ళపిక్కపోయినట్టు వారింట్లోనే గదికిల బడాలా! ఎంత రద్దీ! ఎప్పుడు చూచినా యాభైమందికి తక్కువ గాకుండా పడిగాపులు పడివుంటున్నారు. ఆ ఇంటిముందు అంతం చిత్రమో గాని ఎక్కడెక్కడో ఎంత లేసి మందులకు కుదురని రోగాలు ఆయన్ను చూచేసరికి తకిమని తగ్గిపోతున్నాయట."

"అవతారంగారి హస్తగుణం గొప్పది. ఆయన చేతితో మాత్ర యిస్తే చాలు రోగం మళ్లీ మొగం పడుతుంది. ఏ వైద్యమైతేనేమి. మానిందే మందు."

ఇలాగ్గా తోపూరా వాడవాడలా అవతారంగారి పేరు మారుమ్రోగుతోంది. ఆడా మగా విచక్షణలేకుండా ఆయనకు ప్రచారంచేసి పెడుతున్నారు. వైద్యుని పేరు నలుమూలల వ్యాపించడానికి నమ్మకమైన రోగికంటె ఉత్తమమైన ప్రచారసాధనం వేరొకటి ఉంటుందా! జిల్లా పెద్దాసుపత్రిలో, కొమ్ములు తిరిగిన ఘన వైద్యుల చేతిలో, విశాఖపట్టణం కింగ్ జార్జి హాస్పిటల్లో నయంగాని మొండి రోగాలు; ఆయుర్వేద వైద్యుల అసాధారణ ప్రతిభకు అందని బండ తెగుళ్ళు అవతారంగార్ని చూచేసరికి పాడలిపోతున్నాయి. క్షయాలు కుదిరాయి. ముదిరిన ఉబ్బసాలు మాయమైపోయాయి. ఉబ్బుకాయలాలు ఒక్క మోతాదుతో ఊరపారేసినట్లు నయమవుతున్నాయి. సుఖవ్యాధులతో ఒళ్ళు కుళ్ళబెట్టుకు వచ్చిన రోగులు సంతోషంతో ఇళ్ళకు మళ్లుతున్నారు. అచిర

కాలంలో అమోఘమైన చికిత్సలుచేసి అవతారంగారు ఆనాటి కంటిపు అక్కల్లు తీయకుండా అద్భుత వైద్యుడై కూర్చున్నారు.

వర్షఋతువులో చివరి రోజులు. అప్పుడే శీతగాలి ఒకటి రెండుసార్లు తొంగిచూడ్డానికి ఆతురపడింది. ఆ వేళ ప్రొద్దుట పది గంటలౌతుంది. నిర్ణీత సమయప్రకారం అవతారంగారు ఇంకొక గంట మాత్రమే రోగుల్ని పరీక్షిస్తారు. అయినా ఆయన్ని చూడ వచ్చినవాళ్ళ సంఖ్య సమయానికి మించిన అనుపాతంలోనే వుంది. ఒక్కొక్కరే రోగులు లేచి వరుసక్రమంలో వారిని ప్రత్యేకంగా పరీక్షించేందుకు అవతారంగారు ఏర్పాటుచేసిన గదిలోకి వెళ్ళి ఆయన్ని చూచి తమ తమ రుగ్మతలను ఎరుకపరచి మందులు వ్రాయించుకొని హాలుకు వస్తున్నారు. హాలులో ఇద్దరు కాంపౌండర్లు వారికి మందులు పొట్లాలుకట్టి ఇస్తున్నారు.

"డాక్టరుగారు ఏదో అర్జంటుకేసు చూడ్డానికి పొరుగూరు వెళ్ళాలి. కనుక మీరందరు ఇప్పటికి వెళ్ళిపోయి మధ్యాహ్నం రండి" అవతారంగారి గదిలోంచి హాల్లోకి ఆజ్ఞ వినవచ్చింది స్పష్టంగా. కొందరు రోగులు లేస్తున్నారు. వారి వరుసలో చివరనున్న ఒక అసామీ అంటున్నాడు. "అయ్యా! మాది పొరుగూరు. చాలా దూరం. కళ్ళకు కాని జబ్బు వచ్చింది. రెండుమాసాలనుంచి చూపు ఆనడంలేదు. ఎందరిచేతనో వైద్యం చేయించుకున్నాను. రోగం ముదిరిపోతోంది గాని తగ్గడంలేదు. బాబుగారు దయదలిస్తే ఆ ఆశ కాస్తా తీర్చుకొని సాయంత్రానికి వెళ్ళిపోతాను ఇంటికి. కళ్ళు విపరీతంగా పోటు పెడుతున్నాయి. కనికరించాలి." అని దీనాతిదీనంగా ప్రార్థిస్తున్నాడు. వాడిస్వరం కొంచెం బిగ్గరగా రావడంవల్ల, అది క్రమంగా అవతారంగారి గదికి సోకడంవల్ల "రమ్మను వాడిని లోపలికి- ఆ కేసు ఒకటీ చూసి వెడతాను." అన్నారు డాక్టరుగారు. కూడావచ్చినవాళ్ళు ఆయన్ని లోపలికి తీసుకువెళ్ళారు.

అవతారంగారిగది అంతా నిశ్శబ్దంతో నిండి స్వచ్ఛంగా, శుభ్రంగా వుంది. బయటకూడా రోగులు హాలును ఖాళీచేసి వెళ్ళిపోవడంతో ప్రశాంతత వ్యాపించింది. వీధిలో చిన్నతుపాను పడుతూ ఈదురుగాలి వీస్తోంది. అప్పటప్పుడు పొడిబారిన ఆకులు ఒకటి, రెండు కదులుతూ అనుప్రాణ వరండామీద క్రొత్తగా కప్పుగా వరపింపబడ్డ ఆస్బెస్టాస్ రేకులపైబడి టపటపలాడుతూ గాలివచ్చేదాక తాళం వేస్తున్నాయి. అవతారంగారు తమ కళ్ళజోడును మరోసారి శుభ్రంగా తుడుచుకొని గుబురుగా పెరుగుతున్న తమ గడ్డాన్ని సవరించుకొని ఆ రోగి నేత్రాలపై కట్టబడ్డ దళమైన అట్టను పైకి తోస్తూ ఆ అసామీని లోపలికి తీసుకువచ్చిన ఇద్దర్ని ఉద్దేశించి "మీరు అవతలకు వెళ్ళి హాల్లో వేచివుండండి. ఈయన్ని పరీక్షించి పూర్తి అయ్యాక మిమ్మల్ని పిలుస్తాను." అని వాళ్ళను సాగనంపారు.

రోగిని చెయ్యిపట్టుకొని డాక్టరుగారు ప్రక్కగదిలోకి తీసుకు వెళ్ళి బల్లమీద వెల్లకిల పరుండబెట్టి తలుపు మూసివేసి ట్యూబు లైటువేసి కళ్ళు జాగ్రత్తగా పరీక్షచేస్తున్నారు. మధ్య మధ్య రోగిపేరు, వయస్సు వృత్తి ఇత్యాదులను తమ రికార్డులో నమోదు చేస్తున్నారు "ఇల్లాపు రామస్వామి... వయస్సు 48... స్థలం... రాజమండ్రి... పురుషుడు... వృత్తి... కమీషను వ్యాపారం..."

"అంటే ఏం చేస్తుంటారు?"

"అపరాలు, పళ్ళదినుసులు కొని లాభానికి ఇతరత్రా అమ్ముతుంటాం."

"మీకు తోటలుకొనే అలవాటుందా?" రోగి తొడుక్కున్న కోటు స్వెటరులోపలి అంచు మడతగుడ్డమీద ఒకమూల ఎర్రదారంతో స్పష్టంగా నగిషీలో కుట్టబడ్డ '[illegible]' అనే హిందీ అక్షరాన్ని కొనగోటితో తాకుతూ అవతారంగారు అడిగే యీ ప్రశ్నకు రోగి తనకు తెలియకుండానే అదిరిపడ్డాడు.

"అవునండీ అప్పుడప్పుడు మామిడితోటలు నారింజ, సపోటా తోపులు మేం గుత్తకు కొంటూంటాం."

"ఊఁ—మీరెప్పుడైనా ఈపూరికి పిఠాపురానికి పరిహద్దులో ఉన్న నారింజతోపు కొన్నారా?"

"కొంటే కొనివుండవచ్చు. అది పదేళ్ళ క్రిందటిమాట"

"ఈ స్వెట్టరు చాలా బాగున్నదండీ. లేదంటే పదిహేను రూపాయలు ఖరీదుంటుంది. ఎక్కడ తీసుకున్నారు?"

"డాక్టరుగారూ! మీరు రోగుల్ని పరీక్షించే తీరు ఇదేనా? కంటిజబ్బు వాణ్ణి ఒంటి బట్టలు గురించి అడుగుతారే!"

"అబ్బే-పరీక్ష సాగుతూనే వుంది. కేవలం ఆవిషయంమీదనే నా దృష్టిని కేంద్రీకరిస్తే రోగి లెక్కువ బాధపడతారని ఏదో ఇలాంటి చిల్లరమల్లర విషయాలు ప్రసావిస్తూంటాం. అదీకాక మేము చేసే రోగనిర్ణయ విధానపుతీరే అంత ఫలితాలనుబట్టి గాక కారణాల్నిబట్టి ముందు నడుపుతాం"

"సరే—ఇక కొన్న బాపతు గాదు. సరిగా పదేళ్ళ క్రిందట ఒక దుల్పాబీ ఘరానాగా మా కళ్ళయెదుటే మా తోటలో నారింజపండు దొంగిలించి పారిపోతూంటే పట్టుకొని వాడికి ప్రాయశ్చిత్తం చేయాలని వాడిస్వెటరు ఊడబెరుక్కొని ఏదో మహాఘనకార్యం చేసినట్లు నాలో నేనే అనుకుంటూ అప్పుడప్పుడు తొడుక్కుంటూ గొప్పననుభవిస్తూంటాను"

ఆ మాటలు వింటూ ఈనాడు పూర్తిగా మారిపోయిన క్రొత్త సంస్కారంపొందిన మానవుడుగా గాక వెనుకటిమనుష్యునిలాగే అవతారంగారుండకుంటే ఆపాటికి ఆ యువకుడి ఎడమకాలి చెప్పుదెబ్బతో ఆ కంటిరోగి కుడి దౌడలోని పళ్లు ఊడి ఇవతలకు రాలిపడి ఉండేవి. పరోక్షంగా తనకు తగిలిన ఆ ప్రహారాన్ని వైద్యుడు మందహాసంతో స్వీకరించి 'ఓహో - అలాగా - నేరస్థుని చేసిన తప్పిదానికి జుల్మానా విధించిన న్యాయాధిపతి ముద్దాయి చెల్లించిన అపరాధపు సొమ్ముతో పండుగ చేసుకుంటున్నాడన్నమాట.' అని మాత్రం అనగలిగారు.

"అదంతా ఎందుకంటా! ఇంతకీ మీరు నా రోగానికి మందు ఇచ్చేటట్లా లేనట్లా? ఈ వ్యర్థప్రసంగమంతా ఎందుకూ? రెండు నెల్లనుంచి బొత్తిగా ఆనడంలేదు. రాత్రీ పగలూ ఏక పోట్లు. మనస్సుకు శాంతిలేదు- తెగ నీళ్లు కారుతూంటాయి—నన్ను నిత్యమూ ఇలాగ వేధించి చంపుకు తినకుండా ఈ కళ్ళు రెండూపోయినా బావుండును..." "పరీక్ష అయిపోయింది లెండి. వినండి.

లంగారు వదలకండి. మీ రోగం పూర్తిగా నయమౌతుంది. ఏమీ ఫర్వాలేదు." అని అవతారంగారు ఆయనకు చేయూతనిచ్చి హాల్లోకి తీసుకువస్తూ చల్లగా మెల్లగా ఇలాగన్నారు. "రామస్వామి గారూ- చూడండి. భగవంతుడు ఎవ్వరికీ ఇవ్వని ఒక గొప్ప గుణం మానవునకు ప్రసాదించాడు. అదే క్షమ. దయ. మనం చేసున్నపని మంచిది కాదని ఏకమూలనుంచి మన అంతరాత్మ చెబుతూనే వుంటుంది. కాని మనం వినం. దైవదత్తమైన ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకపోతే ఆదోషం కేవలం మనదే. మూర్ఖుడైనా సరే, దిన్ని ఆచరణలో పెట్టడానికి అవకాశాలు కల్పించబడుతూంటాయి. అవి అరచేతికి చిక్కినప్పుడు ఆ అపూర్వావకాశం చూస్తూ జారవిడుచుకొన్నప్పుడు వారియందు జాలిపడ్డం మనకు ఇంకేమీ కలగదు. అంతే...."

"డాక్టరు గారూ- మీరు ఆ మాటలు అనుభవంమీద చెబుతున్నట్టుంది. అవి కేవలం నగ్నసత్యాలు. వాటిని వినక నేను తెలుసుకోవాలని కొని తెచ్చుకొన్నాను." అన్నాడు రామస్వామి. ఇద్దరూ హాల్లోకి వచ్చేశారు. అప్పుడే కాంపౌండర్లుకూడా ఇళ్ళకు వెళ్ళిపోయారు. డాక్టరుగారే స్వయంగా మూడుపొట్లాలు అతని చేతిలో వుంచి 'వీటిని మూడురోజులు రాత్రి పడుకోబోయేటప్పుడు వేసుకోండి పదిహేను రోజులలో మీకు చక్కని దృష్టి ప్రసాదించబడుతుంది. కాని ఒక్కటి మరచిపోవద్దు పది రోజుల పాటు మీ వ్యాధి లక్షణాలు బాగా ఉద్రేకిస్తాయి అయితే మనసులో ఏదో మూలనుంచి మీరు తేరుకొంటున్నట్లు మీకు బోధపడుతుంది. మనం తెలిసి చేసినా తెలియక చేసినా పాపానికి శిక్ష అనుభవించకుండా ఏదో అడ్డదారివెంట పోదామని భ్రమించడం పొరబాటు. దానివల్ల రోగం దాచబడుతుంది గని పూర్తిగా నయం కాదు—"

డాక్టరుగారి వద్ద శెలవు పుచ్చుకొని ఆరోగిని తీసుకువెడుతూ వెంటనున్నవారిద్దరూ రామస్వామి కండ్లజబ్బును గురించి సూక్ష్మంగా అవతారంగారికి పరిచయంచేశారు. "తిరుమాసాల క్రితం అతనువదలిన తప్పుదారికి, నీతి బాహ్యంగా సంచరించినందుకు అతను ఈ విధంగా శిక్ష ననుభవిస్తున్నాడు. తాను చేసేది తప్పు పని అని అతనికి తెలుసు. ఐనా పోగరు కొద్దీ కన్ను గానక చెడుపని చేసినందుకు ఆ కళ్లే బాధపడుతున్నాయి"

## 4

అవతారంగారు తన చిన్న వల్లని మంగుల పేటలో పొరుగూరిలో నున్న చలంగారి మకాం చేరుకొనేసరికి మధ్యాహ్నం మూడు గంటలయ్యింది. చలంగారు నూటపాతిక ఎకరాల పైచిలుకు ఏటి క్రింద పల్లం భూమిగల పెద్ద కాపు. తరచు వారింట్లో ఎవరికి కాస్తంత నెప్పిగా వున్నా అవతారంగారికి కబురు వస్తుంది చలంగారికి ఆయన మీద మంచి గౌరవము, భక్తి వున్నాయి ఈయన కూడా ఆయన మాట తీసెయ్యడం జరగదు. ఇవాళ చలంగారు పాడెవ దగ్గర చెరకు గానుగ మకాంలో వున్నారు. "ప్రొద్దుట మీరు కబురంపగానే వచ్చేసే వాణ్ణి. అయితే ఈ రోజు రోగులు చాలా మంది రావడం, విశేషించి ఒక చిత్రమైన కంటి జబ్బుతో బాధపడుతున్న ఒక ఆసామీని పరీక్షిస్తూ కొంచెం తర్కంలోకి దిగడంగూ కారణంగా త్వరగా తెమిలింది గాదు. రెండు గంటలకు భోజనం చేసి ఈ వేళకి ఇక్కడకు చేరుకోగలిగాను" అంటూ తాపీగా ఒక రకమైన సంజాయిషీ వంటిది చలంగారికిచ్చుకున్నారు అవతారంగారు.

"అదా—దానికేమిలెండి మీకు కబురుపెట్టాను ఒక ప్రత్యేకం వుండి కలిగి. మా పెద్దపాలేరుకు సుమారు నెల రోజులనుంచి విచిత్రమైన వ్యాధి ఒకటి సంప్రాప్తించింది. మొదట్లో గొంతున ఏదో పుండు వున్నదనేవాడు. క్రమేపి స్వరపేటిక పూడుకుపోయింది. ఇప్పుడు వాడికి మాటరాదు. అదోకచిత్రమైన లక్షణం నొప్పిలేదు. వాపులేదు. పుండు లేదు. భోజనం సుష్టుగా చేస్తుంటాడు. మరొక విశేషం. ఎప్పుడూ చలిలో బాధపడే వానిలాగే శాలువాకప్పుకొని వుంటాడు. వీడు మాపాలేర్లలోకెల్ల మంచి నిఖార్సైనవాడు. నిజాయితీపరుడు" చలంగారు ఇంకా చెప్పబోతున్నారు.

డాక్టరుగారు అర్థవంతంగా మందహాసంచేశారు. దానికి కొద్ది వ్యాఖ్యానంకూడా చేసుకోవచ్చు. "బాగానే వుంది. ఇది ఒక చక్కని కేసు వైద్యుని మంచితనాన్ని, రోగి తత్వాన్ని ఈ సంఘటన పట్టిచూపుతుంది పదండి వాణ్ణి చూసొద్దాం" అవతారంగారు, చలంగారు లేచారు. ఇద్దరు ఉగ్గిన్నపు నడిచి వస్తున్నారు. ఎన్నడూ లేనిది ఆయన అదొకరకమైన ధోరణిలో ప్రసంగిస్తూండడం చలంగార్ని విపరీతమైన ఆలోచనలో పడవేసింది. "మీ మాట కడ్డు వచ్చాను. ఏమీ అనుకోనంటే మనవి చేస్తాను. మీ దృష్టిలో ఆ పాలేరు మంచివాడు కావచ్చు. యజమానికి తగిన ఉద్ధారుడు మాత్రం కాదు. అట్టివాళ్ల విషయమై మీవంటి వారు జాగ్రత్తతో మసలడం అవసరం."

"వైద్యమే గాకుండా మీరు జోస్యంకూడా చెప్పగలరా! కాకపోతే మీరు అనేదేమిటి! వాడ్ని చిన్నప్పటినుంచి నే నెరుగుదును." హేళనగా ముడితో అడ్డుకున్నారు చలంగారు.

"కొంచెం శాంతించండి యజమాని చేస్తున్న ప్రతిపనికీ తాళం వెయ్యడం సేవకవృత్తికి తగినపని అని మీరంటారని నే ననుకోను. యజమాని తప్పు చేస్తున్నప్పుడు, సూచనమాత్రంగానైనా సరే సేవకుడు గ్రహించినప్పుడు స్వామిని కొంచెం దారికి తీసుకురావాలి. అంతేగాని ఆయనతో బాటు తనకూ ఒకూరాకు దొరకుతుంది గదా అని 'సై' అంటే అతని విధి నిర్వహణలో లోపం జరిగినట్టు కాదంటారా?"

"అబ్బెబ్బె—అలాంటివాడు కాడే."

"ఉదాహరణకు చెబుతాను మీ గానుగదగ్గర ఒకడు నాలుగు చెరకుగడలు దొంగిలించి మీకు దొరికిపోయాడనుకోండి. మీరు దొంగకు నాలుగు రూపాయలు జుల్మానా విధిస్తారు. ఆ నాలుగూ తాను వసూలుచేసి మీరు రెండు తీసుకొని వాడ్ని విగతావి తీసుకోమంటే, పట్టుకుపోతే, వాడు చేసినది ఖచ్చితమైన పని ఎలా గౌతుంది?"

"ఆ... అదా..." చలంగారు సంభాషణ ముగించేశారు. ఇంతలో వారి పాలేరు ఉంచబడ్డ చావడి దగ్గరకు వచ్చారిద్దరూ. అవతారంగారు వాడ్ని చూశారు. ఇప్పటివరకు తాను, చలంగారు,

చెప్పుకొన్న కథలోని సేవకుడు వాడే—నూటికి నూరుపాళ్ళు వాడే అని వారు చెప్పుకొన్న అవతారంగారి కాలువా వాళ్ళకి నవ్వుతూ చెబుతున్నట్లు కళ్లతో ది కాలువా కప్పుకొన్న పాలికాపు వణుకు తున్నాడు. పాపం చేసినవాడు భగవంతుని చూడలేక గజగజ వణికే దురవస్థను గుర్తుకు తెస్తున్నాడు. తనకు, ఆ కాలువకు, వాడికీ తక్క అన్యులకు గురూహంగా వున్న నూరు సంవత్సరాల క్రిందటి కథ అవతారంగారి కళ్ళల్లో మెరుస్తోంది. ఆయన చలంగారి వైపు తిరిగి ఛలోక్తిగా "ఏమండీ—ఈ కాలువా 'లాల్—ఇమా' కంపెనీవారిది. లేదంటే ముప్పై రూపాయలకు తక్కువ చేయరు. మీరు దీన్ని బహూకరించారని గాని, వాడు కొనుక్కున్నాడని గాని నే నెలాగన గలను?" అన్నారు.

'కొంచెం ఇంచుమించుగా కాకపోయినా అంతకు దగ్గరదే. అదే బాపతుగా వాడికి దొరికింది వెనక వాళ్లు ఒకతోట పాడేరు. దానిలో ఒక ఘరానా దొంగ నారింజకాయలు ఎత్తుకుపోతూ దొరికిపోయాడు. ఉలాగ్గారు—ఈ నేరానికి తగినశాస్తి చెయ్యాలని వాడి జుబ్బా ఒకటి కాలువా ఒకటి లాక్కుని విడిచిపెట్టమని, మీరు పంచుకొన్నారు. ఆ రీత్యా వీడికి ఇది దఖలు పడింది" అవతారంగారు నిష్కల్మషమైన చిరునవ్వుతో దీన్ని స్వీకరించి "ఆc. అదే—నేను ఇందాకటినుంచీ చెబుతూంది. భగవంతుడు ఎవ్వరికీ ఇవ్వని ఒక గొప్పగుణం మానవుడికు ప్రసాదించాడు. అదే క్షమ; దయ. మనం చేస్తున్నపని మంచిది కాదని ఒక మూలనుంచి మన అంతరాత్మ చెబుతూనే వుంటుంది కాని మనం దివ్యం దేవదత్తమైన ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకపోతే ఆ దోషం కేవలం మనదే. మూర్ఖుడైనాసరే దీన్ని ఆచరణలో పెట్టడానికి అవకాశాలు కల్పించబడుతూంటాయి. అవి అరచేతికి చిక్కినప్పుడు ఆ అపూర్వావకాశాన్ని జారవిడుచుకొన్నప్పుడు వారియందు మనకు జాలి దక్క ఇంకేమీ కలగదు. అంతే."

"ఇంతకీ ఈ జబ్బు పేరేమిటి అంటారు?" అవతారంగారి వ్యాఖ్యను విని కూడా అర్థం చేసుకోలేని చలంగారు ప్రశ్నించారు.

"ఏం చెప్పమంటారు—పురాకృత సుకృతం. కర్మ—ఏరి దాని కేం లెండి. జరిగిందేదో జరిగిపోయింది ప్రస్తుతం ఆలోచిద్దాం. ఇప్పుడు రెండు మోతాదులు మందిస్తాను. ఒక వారంరోజులపాటు వ్యాధి ఉద్రేకిస్తుంది. తర్వాత క్రమంగా తగ్గిపోతుంది. చేజేతులా తప్పు చేసుకొని హాయిగా రోజూ వెళ్ళబుచ్చుకుందామంటే ఎలాగ కుదురుతుంది? వీడు సరిగా మాట్లాడడానికి ఒక నెలరోజులు పడుతుంది. వారానికి మూడు మోతాదుల చొప్పున మందు వాడండి." అని చలంగారితో చెప్పి అవతారంగారు శెలవు తీసుకొంటూంటే పాలేరు అశ్రువుల్ని పెలుబికించే నయనద్వయంతో ఆయన్ని చూచి ఎంతో బాధ పడ్డాడు. వాడు తన వైద్యుని గుర్తుపట్టలేకపోయాడు. లేకుంటే ఈ పాటికి ఎప్పుడో ఆ కన్నీళ్లు ఆయన పాదాల్ని అభిషేకించి వుండేవి. వాని యజమాని తెలుసుకోలేకపోయాడు—వీడసగా ఎంతటి శుద్ధ మూఢుడు!

## 5

కుమారపురంలో అవతారంగారి హోమియో వైద్యాలయం ముందు ఎన్నడు జరిగివుండని ఒక విచిత్రమైన గొడవ జరుగుతోంది. ఇద్దరు ముగ్గురు ఘరానా పెద్దమనుష్యులనుండి వెలువడు తున్న నేరారోపణలు సూటిగా డాక్టరుగారిపైనే ప్రయోగింపబడుతూండడం చూస్తూన్న రోగులు, చుట్టుపక్కల మూగిన జనం ఎంతో విస్తుపోతున్నారు. ఒక పెద్దమనిషి అవతారంగారి వైపు కోపంగా తన బలమైన చేతిని ఆడిస్తూ "పగబట్టినవాళ్ళను చాలా మందిని చూశాంగాని ఈ వృత్తిలో ప్రత్యక్షంగా ప్రతాచే, నీకు నీవే సాటి. దొంగతిరుగుడు వాదాలు, చల్లచల్లని కల్లబొల్లి కబుర్లు చెబుతూ, కమ్మగా మాట్లాడుతూనే తియ్యని ఉపగింజలంత లేని మాత్రలలో కాలకూట విషం రంగరించి కనిపెట్టుకోవడానికి ఏను కొంటావని కలనైనా అనుకోలేక మావాడి కళ్లు నీకు చూపించాం. కొరవితో తలగోక్కొన్నట్లు, కోతి పుండును బ్రహ్మరాక్షసి చేసుకొన్నాం. ఎక్కడి మూడేళ్లు? ఏమి నారింజతోట గొడవ? వెనక జుబ్బా కోసమై విషం ప్రయోగించి నిలువునా ఇంత ప్రాణం తీయడానికి సిద్ధపడావా?" ఇంకా ఏమేమో వదరుతున్నాడు. అవతారంగారు నతమస్తకులై నిల్చున్నారు. హిమవత్పర్వతం మీద వడగండవాన కురుస్తున్నట్లు అసహ్యమైన ఆ నిందలు ఆయనపై పడుతూన్నాయి. ఈ పరిస్థితిని చూచి సహించలేక అవతారంగారికి సుపరిచితుడైన ఒక మర్యాదస్థుడు ముందుకు దూసుకువచ్చి తూలనాడుతున్న పెద్దను ఆగమని సంజ్ఞ చేసి "మీరు కొంచెం తమాయించండి. అవతారంగారికి జవాబు చెప్పడానికైనా అవకాశం ఇవ్వరేం? అసలు ఆయన ఎందుకు అంతగా మౌనం దాల్చారనైనా ఊహించారా?" అని ప్రశ్నించాడు. అతగాడు అవతారంగారి వైపు ఆయనపై విసుగు పడుతూ "చేసినదంతా కిమ్మనకుండా కానిచ్చి ఇక కేమి సమాధానం చెబుతా డండీ సరిగ్గా దిరోజులౌతుంది ఈయనకు రోగిని చూపించి. మాత్ర వేసినప్పుడే అదోకరకమైన వింత ధోరణి ప్రారంభించాడు ఈయన అసలు కథ మావాడు ఇంటికి వెళ్ళిన తర్వాత వివరంగా చెప్పినప్పుడు గాని మాకూ తెలియలేదు. పాతికపగను కడుపులో దాచుకొని వాడి ఒండెల్లో ఈయన నిప్పులోస్తున్నాడని కొనుక్కోలేక పోయాడు కాకపోయినా వాడు చేసిన తప్పుకు పనికి కళ్ళ జబ్బు కూడా అలాగే నాపురించింది నిజంగా వాకేం నుక రచ్చరతన్ను అనుకుంటే ఈయనకల్లో పడేవాడు గాదు అబ్బ—వాడూ అఖండుడు. దబాంతకుడు. కాని కర్మ కూడివచ్చింది. మందు కొంచెం ఉద్రేకం చేస్తుందంటే మేమూ ఫర్వాలేదు అనుకొన్నాం. కాని ఇంత కొంప మునుగుతుందని అనుకొన్నాం గాదు. ఇప్పుడేమను కుని ఏం ప్రయోజనం? ఎవర్ని తిడితే ఏం లాభం? ఆ పోయే ప్రాణం నిలబడుతుందా? ఇప్పుడు వాడికి వళ్లు ఉబ్బిపోయింది. కళ్ళలో పొట్లు ఎక్కువై పోయాయి. మనిషి కదల్లేకపోతున్నాడు. ఏక దురద. దానికి తోడు ఈ ఉదయంనుంచి విరేచనాలు మొదలు, ఇంక వాడు పడే బాధ వర్ణించలేం. ఎక్కడికైనా తీసుకుపోదామా అంటే, మాకు కాళ్ళాడ్డం లేదు." అతగాడు ఇంకా పరిపరి విధాల ఇల్లాపు రామస్వామి గురవస్తను చెప్పుకుపోతున్నాడు. అవతారం కళ్ళు కాంతితో తళతళ మెరిశాయి. అది శుభ్రమైన, నిర్మలమైన, దివ్యమైన తేజస్సు అని ఒక్క సహృదయులకు మాత్రమే అవగతం కాగలదు. తక్కినవాళ్ళు ఆయన మందహాసాన్ని అపార్థమే చేసు కుంటారు.

ఈ దఫా అవతారంగారిని ఆగుకోవాలని వచ్చిన పెద్ద, పాలుగూరి అసామీ ఇద్దరూ ఏకమైనట్లు ఒకే గొంతులో

"ఇప్పుడేం చేయమంటారు మరి? ఏదో దారి మీరే చెప్పండి" అన్నారు అవతారంగారు ఎంతో వంతో నే సమాధానం ఇస్తున్నారు. "హోమియో సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టడానికి ప్రాణాలను పణంగా పెట్టడానికి నేను కాదని తత్వవేత్తల అడుగుజాడల్లో నడుదామని ప్రయత్నిస్తున్నాను. మీ రేమనుకున్నా నా నిశ్చయం ఒకటే. మీరు చెప్పినట్లు రోగం తప్పకుండా నయమైపోతుందని ధైర్యంగా వక్కాణించడానికి శుభసూచనలు. బాగుపడడంగూడా అతిత్వరలోనే జరుగుతుంది. బహుశా మీరు ఇంటికి చేరుకో నే వారికు నా మాటలలోని యదార్థం అనుభవంద్వారా గుర్తించగలుగుతారు. ఇంతకుమించి నే నేమీ చెప్పను" మరి కొన్నేపటికి ఆసుపత్రిలో క్రమక్రమంగా నిశ్శబ్దం వ్యాపించడం ప్రారంభించింది. తమవుకు వచ్చిన పొరుగూరి పెద్దలు వేడిగా గొణుక్కుంటూ వెళ్ళిపోయారు ఇతరులు తనను గురించి ఏమనుకొంటున్నారు? అనే విషయాన్ని నా పట్టించుకోకుండా స్థితప్రజ్ఞునికిమల్లె అవతారంగారు మామూలు పని లోకి వెళ్ళిపోయారు.

ఆ వేళే సాయంకాలం మరొక విపరీతమైన సంఘటన సంభవించింది అదీ అంవరకు అనూహ్యమైనదే మరోకసారి అవతారంగారికి మహాత్త్వపూర్ణమైన మందహాసాన్ని పుట్టించింది. చలంగారి నుంచి ప్రత్యేక నౌకరుద్వారా అవతారంగారికి ఒక లేఖ పంపబడడమే ఆ వైపరీత్యం

"శ్రీ అవతారంగారికి...వినయపూర్వక నమస్కారోపరి... నేను తమకిలాగ లేఖ వ్రాస్తున్నానని మీరేమనకొన్నా నేను బాధపడను. కారణం మీరు చేసినపని. ఇందు కేవలం మీరు మీ ప్రతిష్ఠను కాపాడుకొన్నారు గాని తత్ఫలితంగా నా మనమర్యాదల భవిష్యత్తు ఎలాగుంటుందో నైనా యోచించలేదు. నేను ఇప్పటివరకు మీలో అంతా మంచినే చూచాను. మా పాలేరు, మీరు నిర్ధుతే కావచ్చు. కాని వాకారణంగా మీరు వాణ్ణి చూడానికి రప్పించబడారన్నది మీ రెంతమాత్రం లక్ష్యపెట లేదు మీపగ మీరు తీర్చుకొన్నారు నాకు అత్యంత దుర్భరమే మీకూ నానికీ మధ్య మా దేశ్ళ కిందట జరిగిన స్పర్థవిషయమై మీ చాయగానైనా తెలిసవుంటే మీరు వాడ్ని చూపించి ఉండేవాడ్ని గాదు. చేయి జారిపోయాక నేనూ వాడూ ఇప్పుడు విచారిస్తున్నాం. వాడు మరణశయ్యపై వున్నాడు. పోయిన గొంతుమాట రేపున కారుస్తాడు. వాడి వొళ్ళంతా పుండ్లుపట్టి రసకారుతూ భరింపరాని దుర్వాసనతో వాడు బాధపడుతూ వాంతులు చేసుకొంటూంటే ఏం చూడలేకపోతున్నాం జరిగిందేదో జరిగిపోయింది. ఇప్పుడు మేం చేయతగిందేమైన వుంటే ఈ జవాను ద్వారా వర్తమానం చేయండి. లేకపోతే మాదారి మేమే చూసుకుంటాం...

భవదీయుడు చలం"—

ఆ తర్వాత మనస్సూ అవతారంగారు మరోకసారి నవ్వుకుంటూ ఆ పాలేరుతో "నాయనా! నీవు త్వరగా వెళ్ళు అతనికేమీ భయం లేదు దేవుడు తన పాలేరును కరుణించాడని చలంగారితో చెప్పు." అన్నారు అతడు ఆయనకు నమస్కరించి వెళ్ళిపోయాడు.

ఇది జరిగి వారంరోజులు దాటుతుంది. ఆనాడు అవతారంగారు కొన్ని కేసులు చూడ్డానికి పొరుగూరువెళ్లి ఇంటికి రావడం చాలా ఆలస్యమయ్యింది ఇంట్లో గూడా ఆ సమయంలో ఎవరూ లేనట్లు, ఉన్నా అలికిడి ఎంతమాత్రము కానట్లు నిశ్శబ్దం తాండవిస్తూంది. చరాచరా ఆయన లోనికి అడుగుపెట్టి కాళ్ళోడు దిగ విడుస్తూ హాల్లో వున్న రెండు అందమైన పెద పండ్లతట్టలను చూస్తూ ఆశ్చర్యానంద పరవశుడై సంతోషం పట్టలేక "లోపల ఎవరూ? ... మాట్లాడరే? ఈ పండ్లు ఎవరు తీసుకొచ్చారు?" అన్నారే వింతగా ప్రశ్నించారు వంటింట్లోనుంచి డాక్టరుగారి శ్రీమతి కిలకిల నవ్వుతూ ముందుకొచ్చి "చూడండి! ఈ నారింజ పండ్లు ఎంత బాగున్నాయో! చూస్తూంటేనే చవులూరుతున్నాయి. ఇంక తింటే ఎలా వుంటుందో. చేతినిండుగా చెంబెడే కాయ దానికి తగ బరువు-పిండితే ముంతెడు రసముంటుంది.' అని ఇంకా ఆ లేత యిల్లాలు నారింజ పండ్ల సొబగు నగ్గడిస్తూంటే పకపక నవ్వుతూ అవతారంగారు శ్రీమతికి ఊతనిచ్చారు "ఔనౌను తల్లీపిల్లా కలిసి వచ్చినప్పుడు తగని ఆనందం కలుగుతుంది. అవి రాదలచినప్పుడు, రావాలనుకొనప్పుడు వస్తాయిగాని మనం ఎత్తుకొద్దామంటే వీలౌతుందా?"

"ఇవి శ్రీవారి ఘనవైద్యానికి సమర్పిత సత్కారాలు ఒకరికి కళ్ళు ఇచ్చారట! మరొకరికి కంఠం ప్రసాదించారట! వేరొక రంపెను పక్కా పంపించారు. పాపం! వారిమనుష్యులిప్పటివరకు తమకై నిరీక్షించి వెళ్ళిపోయారు. మరొక శుభదినాన ఆరోగ్యవంతులైన తమను ప్రత్యక్షంగా దర్శించుకొని ఇతోధికంగా తమకు పారితోషికం సమర్పించుకొని తమపాదాలపై వారి కృతజ్ఞతాపూర్వకంగా చెప్పుకొంటామని మరీ మరీ తమతో మనవిచెయ్యమని విన్నవించుకొన్నారట."

"ఏఁవిటీ ధోరణి? వాళ్ళతరపున నీవు నాకు భట్టుమూర్తిగా తయారౌతున్నావు."

"అబ్బే వాళ్ళు పడిపడి దణ్ణాలుపెట్టి చెప్పినదాన్ని ఆకాడికి నేను కుదించగలిగాను అంతే."

భార్యాభర్తలిద్దరూ నవ్వుకొని లోపలికి వెళ్ళారు. ఆమె ఆయనకు భోజనం వడ్డించడానికి సిద్ధపడుతోంది— ఈలోగా అవతారంగారు ఆ గంపలను ఒక్కటొక్కటే ఎత్తలేక ఎత్తి తన పడకగదిలోకి తీసుకువెళ్ళి ఒక మూలను ఆ పళ్ళు సమర్పించారు రెండు గంపలనుంచీ రెండు వస్తువులు చక్కని శుభ్రమైన కాగితంలో పొట్లంకట్టబడి వుంచబడినవి అవతారంగారిని విపరీతమైన ఆశ్చర్యంలో ముంచి తేల్చడానికి తొందరపడి విఫలమైపోయినట్లు విడిపోయాయి ఒకే ఒక సమయంలో, ఒకే ఒక స్థలంలో, ఒకే ఒక తావునుంచి వచ్చి విడిపడిన—అవతారంగారి అతిప్రియమైన వస్తువులు ఆయన స్పెటగు కాలవ—తిరిగి ఒకే సమయంలో వివిధ స్థలాల నుంచి తమ తమ సొంపులు చేరుకొన్నాయి ఒకే కొండమీద కురిసిన వర్షధారలు రెండుపాయలుగా ఏర్పడి మహారణ్య మధ్యంలో విశాలమైన దూరాన్ని అధిగమించి, తుదకు ఒకే ఒక సుముహూర్తాన సముద్రంలో కలిసిపోతుంటాయి. ఆ రెండంటే ఇద్దరు స్త్రీమూర్తుల కమ్మదనం వాసన చూస్తూంటే ఆయనకడుపు నిండిపోయినట్లయింది. మా జేళ్ళ బానిసత్వం తొలగించి తమాయజమాని సుకృతం కారణంగా తిరిగి స్వేచ్ఛనుపొందిన ఆ రెండు స్వరూపాలు యథాతథంగా తమ మామూలు పెట్టెలో ఇరుక్కుని తృప్తిపొందాయి.

అవతారంగారు పీటమీద కూర్చున్నారు. అన్నం తినడం మొదలుపెట్టారు. అయితే ఆ భోజనప్రీతి ఆయన భార్యకు ఎంతో ఆశ్చర్యం కలిగించింది. "అవు గావురుమంటూ కడుపెండు ఆకలితో కాలుపెట్టారు లోపల. మరి కంచెడు అన్నంవడ్డిస్తేనే, ఒక ముద్దకూడా దిగదేం?" అన్న ఆమెకు అవతారంగారి ప్రత్యుత్తరం "నారింజపండ్లు చూస్తూంటే, అవి మన యింటికివచ్చిన తీరు తలంచుకొంటూంటే ఎంత సంతోషం కలుగుతోందో! నిజంగా చెబుతున్నాను. నాకు ఇప్పుడు మృదసోపేంగా కడుపునిండా భోజనం చేసినంత తృప్తిగా వుంది. ఇంక నాకేమీ అక్కర్లేదు" అని జవాబిచ్చి పీటమీదనుంచి లేచి చెయ్యి కడుక్కొన్నారు "ఔను—మీకేనన్నమాటేమిటి? నాకూ అలాగే అనిపించింది. ఆ పళ్ళు నిజంగా అలాగే ఉన్నాయి." అని శ్రీమతి మళ్ళీ తన ఆనందాన్ని వ్యక్తం చేసింది.